కర్నూలు | నంద్యాల వార్త

9 మే , 2024 గురువారం పేజీలు 4

## వీరశైవులకు అండగా తెలుగుదేశం...

**- వీరశైవుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు**

**కర్నూలు న్యూసిటి, మే 8, ప్రభాతవార్త:** వీరశైవులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. మౌర్యా ఇన్‌లో నిర్వహించిన వీరశైవుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ వీరశైవులను ఓబిసిలో చేర్చేందుకు తమ ప్రభుత్వం వచ్చాక చొరవ తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి కావాలన్నా, హైదరాబాద్ లాంటి రాజధాని కావాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 4 తరువాత వైసీపీ పని అయిపోతుందనానరు. కర్నూలులో వీరశైవులకు ముందుండి సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. శ్రీశైలం పాదయాత్ర వెళ్లె వీరశైవుల కోసం తమ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ వసతి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని చెప్పారు. దీంతో పాటు కర్నూలులో వీరశైవుల కోసం కమ్యూనిటి హాల్ కట్టించేందుకు చొరవ తీసుకుంటానని హామి ఇచ్చారు. నగరంలో బసవేశ్వరస్వామి విగ్రహం తప్పకుండా ఏర్పాటు చేయిస్తానన్నారు. ఐదేళ్లల్లో కర్నూలుకు మంచి అభివృద్ధి అందిస్తానని మాట ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈసందర్భంగా వీరశైవులందరు తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర కన్వీనర్ శివరాజ్, వీరశైవ ఐక్యవేదిక అధ్యక్షులు మల్లిఖార్జునప్ప, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, ఉపాధ్యక్షులు వీరశేఖరప్ప, పవన్, మల్లిఖార్జునయ్య, కుమార్, మహేష్, చంద్రశేఖరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ కోసం.. ఉద్యోగస్థుల పడిగాడిపులు..!

**నంద్యాల విద్య, మే 8, ప్రభాతవార్త:** పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో నంద్యాల జిల్లాలో ఓటింగ్‌కు సరళి బాగా ఊపందుకుంది. ప్రతిఒక్క ఉద్యోగి ఉపాధ్యాయులు, పోస్టల్ బ్యాలెట్‌లో పాల్గొంటునానరు. పోస్టల్ బ్యాలెట్ కోసం 12-బి ఫాం ఇచ్చిన వెంటనే ఓటు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ అదేశించింది. ఈమేరకు నంద్యాల ఆర్వో కార్యాలయంలో ఉద్యోగులు పడిగాపులు కాశారు. ఒకే బూత్‌ను అధికారులు ఏర్పాటు చేయడంతో ఓటు వేసే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓటింగ్ వేయడానికి కేవలం ఇద్దరిని మాత్రమే అనుమతించడం వారు బూత్‌లోకి వెళ్లి బయటకు రావడానికి ఒక్కొక్కరికి 15 నిమిషాలు పడడంతో బయట ఓటర్లు అవస్థలు పడ్డారు. ఎన్నికల అధికారులు ఓటింగ్ సరళిని పెంచేందుకు మరోక కౌంటర్‌ను ఏర్పాటు చేయడంతో ఓటింగ్ చక చకా సాగిపోయింది. ఇప్పటికే నంద్యాల జిల్లాలో ఈరోజుతో పోస్టల్ బ్యాలెట్ 99 శాతం పూర్తిచేశారు. ఓటు కోసం ఇరుపార్టీలు పోస్టల్ బ్యాలెట్ల కోసం పైసలు ఇచ్చినప్పటికి నిరంభ్యంతరంగా తిరస్కరించడం విశేషం, జిల్లాలో గత మూడు రోజులుగా పోస్టల్ బ్యాలెట్‌లకు ఉద్యోగ ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చాలచోట్ల ఒక నియోజకవర్గంలో ఉన్న పేర్లు కొంత గందరగోళం ఏర్పడినప్పటికి చివరికి అంతా సజావుగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. 9వ తేది కూడ పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం ఉన్నప్పటికి విఐపిలకు బందోబస్తుగా వెళ్లిన సిబ్బంది మాత్రమే నేడు ఓటు హక్కుకు అవకాశం కల్పించారు.



# గెలుపుపై వైకాపాది నమ్మకం.. కూటమిది అతి నమ్మకం..!

- ప్రచారం ఉధృతం చేసిన ఇరు పార్టీలు..
- సైన్యాధికారులను సిద్ధం చేసిన వైసీపీ..
- ప్రచారంలో స్పీడ్ పెంచిన కూటమి పార్టీలు..
- ప్రణాళికలో పట్టు పెంచుకున్న వైకాపా..
- సమరానికి ఇక మిగిలింది ముచ్చటగా మూడు రోజులే.
- అంచనాల్లో అభ్యర్థులు తలమునకలు..





**కోసిగి, మే 8, ప్రభాతవార్త** ఎన్నికల రణరంగంలో తాడోపేడో తేల్చుకోవడానికి రాబోయే మూడు రోజులే కీలకం.. ఇప్పటి వరకు జరిగిన తంతు ఒక ఎత్తు..ఈ మూడు రోజులు జరగబోయేది ఇంకో ఎత్తు.. అభ్యర్థుల రోజువారీ కదలికలపై ఎన్నికల నిబంధనల నీడ వెన్నాడుతూనే ఉంది.. ఇప్పటికే కొందరు అభ్యర్థులు దీన్ని గమనించి అన్ని సర్దేసినట్లు చెబుతున్నారు.. సామాజిక వర్గాలు, మహిళా గ్రూపులు, యువత టార్గెట్‌గా అంతా వ్యవహారం సాగుతోంది..దీంతో గెలుపుపై వైకాపా నమ్మకంతో ఉండగా, కూటమి పార్టీల అభ్యర్థులు అతి నమ్మకంతో ఉన్నారు.. ఈ నేపథ్యంలో బలం, బలహీనతలను అంచనా వేసుకునే పనిలో అభ్యర్థులు పడ్డారు.. ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసీపీ ఎన్డీఏ కూటమి ప్రచారాలను పరికించి చూస్తే గత ఐదేళ్ల నుంచి తాము చేసిన సంక్షేమ సేద్యం ఫలితాలు ఇచ్చే వసంత రుతువు వచ్చిందని, తాము తిరిగి అధికారంలోకి వస్తామని వైసిపి అభ్యర్థులు తమ నమ్మకాన్ని గట్టిగా వ్యక్తం చేస్తున్నారు..ప్రతి కుటుంబానికి వెళ్లి ఇంత వరకు వారికి ఎంత మేలు జరిగిందో తెలుసుకుని, ఇంకా ఏమి కావాలో అడుగుతూ ఆ కుటుంబానికి అందిన పథకాలన్నీ కొనసాగాలంటే వైసీపీకి ఓట్లు వేయాలని కోరుతున్నారు.. ఆంధ్రలో వైకాపా అధికారంలోకి రాకుండా కూటమి అధికారం లోకి వస్తే తాము ఇంత వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆగిపోవడం ఖాయం అంటూ ఓటర్లకు వివరిస్తు న్నారు.. చివరిగా ఐదేళ్ల పాటు తాము చేసిన మేలును ప్రజలు మరిచిపోరని పోలింగ్ బూత్‌లలో ఓట్లు వేసే సమయంలో ముఖ్యమంత్రి జగన్ తప్పక గుర్తుకు వస్తాడని నమ్మకంతో వైకాపా ముందుకు అడుగేస్తున్నారు.. తాము గెలవడం ఖాయమని ధీమా కూడా వ్యక్తం చేస్తున్నారు..

"ఐదేళ్లపాటు మేము సంక్షేమ పంటలు పండించాం.. ప్రతి కుటుంబంలోని ఫలాలను అర్హులకు అందించాం.. ప్రతి కుటుంబానికి మేము మేలు చేసాం.. అందుకే మేము నిబ్బరంగా ఉంటున్నాం.. ధైర్యంగా మీ ముందుకు వచ్చాం.. మేము మేలు చేసాము కాబట్టే మాకు ఓట్లు పడతాయన్న నమ్మకం మాకుంది.. అంటూ అధికార వైకాపా నేతల నమ్మకం ఒకవైపు.. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి కరువైంది.. ఏపిని అప్పుల్లో ముంచేసి వైకాపా పాలకులు అభివృద్ధి మాట మరిచిపోయారు.. కేవలం ఖాతాల్లోకి డబ్బులు వేసి అందరికి మేలు చేసామని చెబుతున్నారు. మేం అధికారంలోకి వస్తే ఏపిని అభివృద్ధి చేయడంతో పాటు ప్రణాళిక బద్ధంగా అర్హులకు మరింత మేలు చేస్తామంటూ కూటమి మరోవైపు ప్రచారంలో దూకుడు పెంచింది"..

• వివరాలు 2లో

## పిడుగుపాటుకు గురై.. 40 మూగజీవాలు మృత్యువాత



**గడివేముల, మే08, ప్రభాతవార్త:** మండలంలోని పెసరవాయి గ్రామంలో మంగళవారంనాడు రాత్రి సమయంలో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన బీభత్సంతో పాటు పిడుగుపాటుకు గురై దాదాపు 40 మూగజీవాలు మృత్యువాత పడినట్లు బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ వైసీపీ నాయకుడు ద్వారం శ్రీకాంత్‌రెడ్డి సంఘటనా ప్రాంతానికి వెళ్లి మూగజీవాల యజమానులతో మాట్లాడారు. పిడుగుపాటుకు గురై మూగజీవాలు మృత్యువాత పడడం చాలా బాధాకరమని, మూగజీవాల యజమానులను సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకుని వారికి తమవంతుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## కర్నూలును.. ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

**- ఏఎండి ఇంతియాజ్**

**కర్నూలు కలెక్టరేట్, మే8, ప్రభాతవార్త:** కర్నూలు నగరాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆదర్శనగరంగా తీర్చిదిద్దు తానని వైఎస్సార్‌సీపీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, రిటైర్డ్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్‌లో వైఎస్సార్‌సీపీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎండి ఇంతియాజ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తరువాత కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని, న్యాయవాదుల కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేశారని, కర్నూలును న్యాయ రాజధానిగా చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో న్యాయవాదులకు అంత మంచి జరుగుతుందని కర్నూలులో లోకాయుక్త మరియు మానవహక్కుల కమిషన్, నేషనల్ లా యూనివర్సిటీ ఏర్పాటయ్యాయని కావునా మన కర్నూలును అభివృద్ధి చేసుకోవాలంటే ప్రతిఒక్కరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని అలాగే నా యొక్క గెలుపుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుల్లారెడ్డి, సువర్ణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## చరిత్రలో నిలిచేలా.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన..!

**- ఎన్‌డిఏ కూటమికి ఓటేస్తే సంక్షేమ పథకాలు జన్మభూమి కమిటీలకే**
**- ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి**



**ఆలూరు/హొళగుంద, మే8, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చరిత్రలో నిలిచిపోయేవిధంగా ఉందని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలంలోని సిరిగాపురం, కామినహాల్, చింతకుంట గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి విచ్చేసిన ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి,వైకుంఠం మల్లికార్జునచౌదరి,మసాల పద్మజ,శశికళ కృష్ణమోహన్ దంపతులకు వైకాపా నాయకులు,కార్యకర్తలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు ఎన్‌డిఏ కూటమికి ఓటేస్తే సంక్షేమ పథకాలు జన్మభూమి కమిటీలకే అందుతాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపికి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకుని జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. సిఎం జగన్ పేదల పక్షపాతి అన్నారు. 58నెలల సుపరిపాలన ఓ స్వర్ణయుగంలా గడిచిందన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పాలన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ అన్ని హామీలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది అక్కచెల్లెమ్మలకు సొంతింటి కల నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో రైతన్నలు ఎలాంటి ఇబ్బంది పడకుండ ఉండేందుకు ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సబ్సీడీ కింద నాణ్యమైన విత్తనాలు,ఎరువులు తదితర పథకాలు అందించి రైతులకు అండగా నిలిచారన్నారు. విద్య,వైద్యం, వ్యవసాయానికి పెద్దపీత వేశారన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు రాజకీయాల్లో శాశ్వత సమాధి కట్టించడం ఖాయమన్నారు. సింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ అని హేళన చేయడం సరైంది కాదని ఒకరిని హేళన చేయడం చంద్రబాబుకు పుట్టుకతో వచ్చిన విద్య అన్నారు. టిప్పర్ డ్రైవర్ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీతో కూర్చుని చంద్రబాబుకు సరైన జవాబు ఇస్తారన్నారు. టిప్పర్ డ్రైవర్,ఉపాధి కూలీ అని హేళన చేసిన చంద్రబాబుకు దళితులంతా బుద్ది చెప్పే సమయం దగ్గరలోనే ఉందని దళితులంతా కలిసికట్టుగా చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎంపి అభ్యర్థి బివై రామయ్య,తనకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కావున వైసిపి నాయకులు,కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్లు,మండల కన్వీనర్లు,ఎంపిపిలు, ఎంపిటిసిలు,కోఆప్షన్‌మెంబర్లు అందరు మమేకమై ప్రచారంలో పాల్గొని జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జూటూరు మారయ్య,గుర్రం దేవేంద్రప్ప,జనార్ధన్ నాయుడు, పచ్చర్లపల్లి రామిరెడ్డి,వైసిపి నాయకులు,కార్యకర్తలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు

**: ఎన్నికలు సజావుగా నిర్వహించేలా చర్యలు - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**



**కర్నూలు, మే 08, ప్రభాతవార్త :** జిల్లాలో మే 13 వ తేదీన సజావుగా ఎన్నికలు నిర్వహించేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లలో నిర్దేశించిన కనీస మౌలిక వసతుల ఏర్పాటు చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల నియామకం, తగినంత పోలీసు బలగాలను నియమించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేలా తగిన చర్యలను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 2204 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ చే నిర్దేశించబడిన కనీస వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే ఉద్యోగులతో పాటు ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లను కూడా దృష్టిలో ఉంచుకొని అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, గర్భిణీ స్త్రీలకు తగిన సహాయం అందించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి, స్కౌట్స్, గైడ్స్ విభాగాలకు సంబంధించిన వారిని సహాయకులుగా ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియ జరిగేందుకు వీలుగా అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి ఒక కెమెరా, పోలింగ్ కేంద్రం వెలుపలి దృశ్యాలను వీక్షించడానికి ఇంకొక కెమెరాను మొత్తం 2 కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 2204 పోలింగ్ స్టేషన్లలో 4408 కెమెరాలను ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. అలాగే పోలింగ్ పర్యవేక్షణకు 318 మంది మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. మొబైల్ నెట్వర్క్ లేని చోట కమ్యూనికేషన్ కోసం శాటిలైట్ ఫోన్లను కూడా వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1866 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 338 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా తగిన పోలీసు బలగాలను కూడా మోహరించేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు..

## వైకాపా వారు దాడులు అపకపోతే ప్రతిదాడులు తప్పవు

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి**



**కర్నూలు న్యూసిటి, మే 8, ప్రభాతవార్త:** జిల్లాలో వైఎస్సార్‌సీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులపైనా కార్యకర్తలపైనా భౌతిక దాడులకు పాల్పడుతన్నారని ఇది ప్రజాస్వామ్య పద్దతి కాదని దీన్ని తెలుగుదేశం పార్టీ చుస్త ఊరుకోదని ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంది కనుక ఉపేక్షిస్తున్నామని వైఎస్సార్‌సీపీ దాడులు పునరావృతమైతే తెలుగుదేశం పార్టీ ప్రతిదాడులకు వెనుకాడబోదని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి హెచ్చరించారు. బుధవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఎంపీ సంజీవ్‌కుమార్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంటు ప్రధానకార్యదర్శి అకేపోగు ప్రభాకర్‌లతో కలిసి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు మండలం మణేకుర్తి పంచాయితీ పరిధిలోని అంగనగల్లు గ్రామంలో వైకాపాకు చెందిన రౌడీషిటర్లు, కొంత మంది ముద్దాయిలు, తెలుగుదేశం పార్టీకిచెందిన నాయకులు, కార్యకర్తలపై గొడ్డళ్ళతో దాడులకు పాల్పడ్డారని ఇందులో చాల మంది గాయపడ్డారని, అయితే స్థానికంగా వున్న పోలీసులు ఘటనను నివారించకుండా వైకాపా వారికి అండగా నిలిచారని ఇది అత్యంత హేయమైన చర్య అని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. గొడవలకు పాల్పడినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన కొంతమంది పోలీస్‌వారు అధికారి పార్టీకి తొత్తులుగా మారారని ఇలాగే వ్యవహారిస్తే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. జిల్లాలోని ఆలూరు, కోడుమూరు, కర్నూలు నియోజకవర్గాల్లో కొంతమంది పోలీస్ అధికారులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు ఉమేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జగన్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధమయినందున దానిని గ్రహించి అక్రమ మార్గాలను జగన్ ఎంచుకున్నారని టిడిపి నాయకులు కార్యకర్తలు ఏవ్వరు కూడ వైకాపా వారికి భయపడాల్సిన అవసరం లేదని మీకు జిల్లా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, కె యి జగదీష్, బి సంజీవలక్ష్మీ, పి హనుమంతరావు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కర్నూలుకు సీఎం.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాక

**కర్నూలుకలెక్టరేట్, మే8, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం ఉదయం 10.30గంటలకు కర్నూలుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తు న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేటలో ప్రచార నిర్వహణ నిమిత్తం ఉదయం 10.30గంటలకు స్థానిక వైఎస్సార్ సర్కిల్ నందు రోడ్ షో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజ లందరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కర్నూలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఏఎండి ఇంతి యాజ్ పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

## పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు..!

**: దరఖాస్తు సమర్పించి వినియోగించుకోని వారికి మాత్రమే ఈ అవకాశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**

**కర్నూలు, మే 08, ప్రభాతవార్త :** పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లు ఈ నెల 9వ తేదీన కూడా కొనసాగుతాయని, దరఖాస్తు సమర్పించి, వినియోగించుకోని వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఫెసిలిటేషన్ సెంటర్, హోం ఓటింగ్, వెబ్ కాస్టింగ్, తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. అలాగే ఇతర జిల్లాల నుండి కూడా దరఖాస్తులు స్వీకరి ంచబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంతకు ముందే సమర్పిం చబడిన దరఖాస్తులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ కొరకు పరిగణించబడ తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖ, ఆర్టీసి,ఐసిడిఎస్, పోలీస్ శాఖలకు సంబంధించిన జిల్లా శాఖాధికారుల సంతకంతో వచ్చిన ఉద్యోగుల దరఖాస్తులను మాత్రమే పోస్టల్ బ్యాలెట్ కు అనుమతించాలని కలెక్టర్ అది కారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఇప్పటి వరకు 70 శాతం పోలింగ్ జరిగిం దని, 8,9 తేదీల్లో వంద శాతం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హోమ్ ఓటింగ్ కి సంబంధించి అబ్సెంటి ఓటర్ సీనియర్ సిటిజెన్ ( 85 సంవత్సరాల వయసు పైబడిన వారు) ని 7వ తేదీ వరకు 87 శాతం వరకు పూర్తయిందని, అబ్సెంటి ఓటర్ ఫిజికల్లీ డిజేబుల్ కు సంబంధించి 92 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన వారిని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టంలో ట్రాన్స్మిట్

2లో

## ఆర్టీసి బస్సు కారు ఢీ

**- ఒకరు మృతి, మరోకరికి తీవ్రగాయాలు**

**నంద్యాల క్రైం, మే 8, ప్రభాతవార్త:** నంద్యాల-ఆత్మకూరు మెయిన్‌రోడ్డులో నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామం వద్ద ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు కారు ఢీకొన్నాయి. ఈఘటనలో కారులో ప్రయాణిస్తున్న బండిఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌ను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## గెలుపుపై వైకాపాది నమ్మకం.. కూటమిది అతి నమ్మకం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇక 2024 ఎని న్నికల్లో వైసీపీతో తలపడుతున్న ఉమ్మడి కూటమి టీడీపీ, జనసేన, బిజెపి అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన సాగిందని, పూర్తిగా అభివృద్ధిని మరిచిపోయి సంక్షేమం పేరుతో ఖాతాలల్లో నగదు బదిలి చేసి ఏపిని అతీగతీ లేకుండా చేసారని, తాము అధికారంలోకి వస్తే చెప్పిన మాట తప్పకుండా జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల కంటే మరింత మెరుగ్గా సంక్షేమం అమలు చేస్తామని, ఏపి అధోగతి కాకుండా అభివృద్ది చెందాలంటే ప్రజలు ఉమ్మడి కూటమికి ఓటు వేయాలని, వైసీపీపై ఉండే వ్యతిరేకత కూటమిని తప్పక అధికారంలోకి తెస్తుందని, టిడిపి, బిజేపి, జనసేన అభ్యర్థులు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తున్నారు..

**జిల్లాలో ప్రచారం ఉధృతం చేసిన ఉమ్మడి కూటమి:**
కర్నూలు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఉమ్మడి కూటమి అభ్యర్థులు ప్రచారాన్ని ఉధృతం చేపట్టారు..ఎంఎల్ఎ బరిలో ఉంటున్న కూటమి అభ్యర్థుల తరుపున విజయం కోసం పలువురు నాయకులు ఎవరికి వారుగా ప్రయత్నాలు కొనసాగిస్తునా న్నరు.. ప్రధానంగా అభ్యర్థుల బంధువులు, స్నేహితులు, భార్యలు, అక్కలు, బావలు, తమ్ముళ్లు, వీరందరు కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రచారాన్ని స్పీడు పెంచుతున్నారు..ఇక వైసీపీ శ్రేణులను టిడిపిలోకి చేర్పించే ప్రక్రియలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు..మంత్రాలయం నియోజకవర్గంలో కూటమి తెలుగుదేశం పార్టీ రాఘవేంద్రరెడ్డి విజయం కోసం జిల్లా ఇంచార్జీ తిక్కారెడ్డి, ఎంఎల్సీ బీటి.నాయుడులు ఏకంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని నియోజకవర్గంలోని కౌతాళంకు రప్పించి కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు..ఇక ఆదోని కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థి పార్థసారధి గెలుపు కోసం ఏకంగా దేశ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నియోజకవర్గానికి వచ్చి వెళ్లారు..ముఖ్యంగా కూటమి టీడీపీ,జనసేన, బిజెపి పార్టీల నాయకులను సమన్వయం చేసే పనిలో అధినేతలు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ముందుకు నడిపిస్తున్నట్లు తెలుస్తోంది..

**సైన్యాధికారులను సిద్ధం చేసిన వైసీపీ:**
2024 ఎని న్నికల్లో విజయం కోసం వైసీపీ సైన్యాధికారులను తయారు చేసుకుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.. ప్రధానంగా ఈ సారి జరిగే ఎన్నికలు అతి కీలకం కానుండడంతో మాస్ ఓటర్లను టార్గెట్ చేసుకుని ముందుకు సాగుతోందనే చర్చ జరుగుతోంది.. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో 10 ఓట్ల నుంచి వంద, వేయి, రెండువేలు ఓటర్లకు నాయకత్వం వహించే మాస్ లీడర్లను గుర్తించి వారిని టార్గెట్ చేస్తూ ఓట్లు సొమ్ము చేసుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందనే అభిప్రాయాలు గట్టిగ వినిపిస్తున్నాయి..ఆర్భాట ప్రచారాలకు కాకుండా అంతర్గతంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా మాస్ ఓటర్లు కోరుకున్న అంశాలను తీరుస్తూ ఎక్కడికక్కడ ఓట్ల కట్టడి చేస్తున్నట్లు రాజకీయ ఉద్దండులు అభిప్రాయపడుతునా న్నరు.. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో గ్రామ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులను ఏర్పాటు చేసి వారితోనే తమ కార్యక్రమాలను కొనసాగిస్తుడడంతో ప్రచారం వైవిధ్యంగా కొనసాగిస్తున్నారు..దీనికి తోడు ప్రతి మండలంలో ఇంచార్జీల ద్వారా ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నాలు కొనసాగిస్తుండడం కనిపిస్తున్నాయి..దీనిని బట్టిచూస్తే వైసీపీ ఓట్లే టార్గెట్‌గా అన్ని రకాల పావులు కదుపుతూ ఈసారి ఎని న్నికల్లో బలమైన పార్టీగా ఆవిర్భవించడానికి ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగుతున్నారని అభిప్రాయాలు ఉన్నాయి..

**ప్రచారంలో కూటమి స్పీడ్..ప్రణాళికలో వైసీపీ జోరు:**
ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల కూటమి అభ్యర్థులైన బిజెపి అభ్యర్థి పార్థసారది, తెదేపా అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిలు ప్రచారంలో స్పీడ్ పెంచినట్లు తెలుస్తోంది.. నిరంతరం వారు ప్రతి పల్లెకు తమ గళం వెళ్లే విధంగా ప్రచార రథాలను ఏర్పాటు చేయడమే కాకుండా జిల్లా ఇంచార్జీ తిక్కారెడ్డితో పాటు ఉమ్మడి కూటమి నాయకులు ప్రచార బాధ్యతలను స్వీకరించి ఎక్కడికక్కడ ఉధృతం చేసారు. ఇక వైసీపీ తీరు చూస్తే మంత్రాలయంలోని నాలుగు మండలాల్లోని మండల కన్వీనర్లతో పాటు, ఆయా మండలాలోని ప్రధానమైన పార్టీ నాయకులు ఈ ఎని న్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయం కోసం ఎలా చేస్తే సాధ్యమవుతుంది.. ఎలా చేస్తే విజయం సాధించవచ్చు.. అనే అంశంపై కసరత్తులు పడుతూనే ముందుకు సాగుతున్నారు..అలాగే ఆదోని నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి సాయిప్రసాద్‌రెడ్డి కూడా ఓటర్లను ఆకర్శించే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా పార్టీలో పట్టు కలిగిన గ్రామాలపై చూపు సారించి ఓట్లు చీలకుండా జాగ్రత్తలు పడుతునా న్నరు..ఈ విశయంలో స్థానికంగా ఉండే నాయకులకు ప్రాధాన్యత నిస్తూ వారి ద్వారా ఓటర్ల పద్ధతిని మార్చకుండా జాగ్రత్తలు పడుతునా న్నరు. ఇదే పద్ధతిని మంత్రాలయం నియోజకవర్గంలో కూడా కొనసాగిస్తున్నారు.. మొత్తంగా చూస్తే జిల్లాలో ఎని న్నికల ప్రణాళికతో పాటు ఓట్లు సంపాదించి విజయం సాధించడంలో వైసీపీ ప్రణాళికలో పట్టు పెంచుకున్నట్లు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి..

**ఈ మూడు రోజులే కీలకం:**
ఈ నెల 13వ తేదిన పోలింగ్ కారణంగా ప్రచారాలకు సంబందించి మిగిలింది ఇక మూడు రోజులే..ఇది ఎంతో కీలకమైన సందర్భంగా మారింది.. ఇప్పటికే నియోజకవర్గాలల్లో అభ్యర్థులంతా రెండు, మూడు సార్లు ప్రచారం చేసారు.. ఈసారి వ్యక్తిగతమైన నిందలను పక్కన పెట్టి అధినేతలే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు అస్త్రా శస్త్రాలు సంధిస్తునే ప్రచారాలు కొనసాగిస్తునా న్నరు.. ఇప్పటికే ఇరు పార్టీలకు చెందిన నగదు మూటలు వచ్చినట్లు తెలుస్తోంది.. ఎక్కడా ఎనక్కి తగ్గద్దు.. జనం బలమే మన బలం అనే రీతిలో కూటమి అభ్యర్థులు ఇప్పటికే స్వీయ సమీక్షలకు దిగుతున్నారు..ఒకటికి రెండుసార్లు పోలింగ్ బూత్‌ల స్థాయిలోనూ అంచనాలకు దిగుతునా న్నరు.. మరోపక్క వైసీపీ సైతం బూత్‌ల వారీగా అంచనాలు వేసుకుంటూ బలం..బలహీనతలను సరిచేసుకుంటూ విజయం కోసం పావులు కదుపుతున్నారు.. ఎని న్నికల సమరం సమీపిస్తుండడంతో ఇరుపార్టీలు ప్రచారం వేగం వంతం చేయడంతో పాటు ఓటు బ్యాంకుపై ప్రత్యేకమైన నిఘా సారించాయి.. ఈ మూడు రోజులే కీలకం కానుండడంతో ఎక్కడికక్కడే ప్రచారం ఉధృతం చేస్తూ రాత్రికి రాత్రే అన్ని సిద్ధం చేసుకుంటునా న్నరు..

## పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేసినవి పోస్ట్ లో రావడం మొదలయ్యాయని, కార్యాలయాల్లో తపాలా ఎవ్వరైతే తీసుకుంటారో సంబంధిత సెక్షన్ వారిని పోస్టల్ బ్యాలెట్ ఓపెన్ చేయకుండా ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని, అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ లను ఏ విధంగా భద్రపరుస్తున్నారో వీటిని కూడా భద్రపరుచుకోవాలని అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ కు ఉన్న ఏఆర్ఓ రిజిస్టర్ మెయింటైన్ చేసే విధంగా చూడాలన్నారు. రిసెప్షన్ సెంటర్ లలో ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయి, బ్యారికేడింగ్, కుర్చీలు, టేబుల్ ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారో, లే అవుట్ మీరు అనుకున్న విధంగానే ఏర్పాటు చేస్తున్నారో? లేదా ? రిటర్నింగ్ అధికారులు వెళ్లి మానిటర్ చేసుకోవాలని, అదే విధంగా సంబంధిత రిటర్నింగ్ అధికారులందరితో కలిసి రిసెప్షన్ సెంటర్ లను తనిఖీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం నుండి 72 గంటలలోపు పూర్తి చేయాల్సి న పోలింగ్ ప్రిపేర్నెస్ పనులు చాలా ఉంటాయని, పోలింగ్ కేంద్రాలలో లే అవుట్ ప్రిపేర్ చేయించడంతో పాటు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేయించడం,వాష్ రూమ్ లను, పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేయించడం, భోజనాలు, షామియానా, కుర్చీలు, త్రాగునీరు ఏర్పాట్లను పర్యవేక్షణ చేయించడం అవసరమైన చోట బ్యారికేడింగ్ చేయించడం లాంటి పనులను ఎంపిడిఓ లు చేయించడంతో పాటు ఆ పనుల గురించి ఎప్పటికపుడు అప్డేట్ చేస్తూ ఉండాలన్నారు.. జిల్లాలో గుర్తించిన 40 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను కూడా సిద్దం చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి భోజనం సరిపోయేంతగా మంచి భోజనం, తాగునీరు ఏర్పాటు చేయాలని, అలాగే నాణ్యమైన ప్లేట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.. టెలి కాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశైలం గడ్డపై... బుడ్డా రాజన్న రాజ్యం రాబోతుంది..!

**: తెలుగుదేశం ప్రభుత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి**
**: ప్రచార జోరులో యువతకు ఉత్సాహాన్ని నింపుతున్న టిడిపి అభ్యర్థి బుడ్డ రాజశేఖర్ రెడ్డి**
**: ఆత్మకూరు మండలంలో రైతులకు సాగునీరు అందించడం ఘనత టిడిపి దే**
**: మహిళలని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం బుడ్డా శైలజ**



**ఆత్మకూరు మే 8 ప్రభాతవార్త**
శ్రీశైలం గడ్డపై బుడ్డా రాజన్న రాజ్యం రాబోతుందని నియోజకవర్గ ప్రజలు వైసీపీ పార్టీలో పెట్టిన ఇబ్బందులన్నీ తొలగించే విధంగా నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సేవకుడిగా ఆదరాభిమానాలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని పెద్దనంతాపురం సిద్ధపల్లి ముష్టపల్లి బాపనంతపురం వడ్ల రామాపురం కొట్టాల చెరువు కురుకుంద గ్రామాలలో ప్రచారాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో రైతన్నలకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రెండు కారు పంటలకు సాగునీరు అందించే ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కిందని గుర్తు చేశారు ఆత్మకూరు పట్టణ ప్రజలకు తాగునీటి వసతులు కల్పించేందుకు నాన్ అమృత్ పథకం కింద 116 కోట్లతో అభివృద్ధి పనులు తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించడం జరిగిందని అన్నారు వైసిపి ప్రభుత్వం లో ప్రజల్ని మభ్యపెట్టి నియోజకవర్గంలో అభివృద్ధి చేయకపోయినా చేసినట్లు మేనిఫెస్టివల్ చూపించుకోవడం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి తగదని ఆరోపించారు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగించిన వైసీపీ అభ్యర్థికి బుద్ధి చెప్పాలంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు ఆత్మకూరు పట్టణంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి సతీమణి బుడ్డా శైలజమ్మ ఆయన కుమార్తె మేఘనా రెడ్డి మాజీ ఎమ్మెల్యే బుడ్డా సీతారామరెడ్డి కుమార్తె వైష్ణవి రెడ్డిలు పలు వార్డులలో విస్తృతంగా ప్రచారాలు కొనసాగించారు శ్రీశైలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగర వెయ్యాలంటే ప్రజలు ఆశీర్వదించాలని తెలియజేశారు

## వ్యక్తిపై ముగ్గురు దాడి

**నంద్యాల క్రైం, మే 8, ప్రభాతవార్త:**
మద్యం సేవించి ముగ్గురు వ్యక్తులు బాబా ఫకృద్దిన్ అనే వ్యక్తిపై దాడిచేసిన సంఘటన జరిగింది. వన్‌టౌన్ సిఐ వివరాల మేరకు బుధవారం సాయంత్రం బాబా ఫకృద్దీన్ అనే అక్కడ ఉండగా మరో ముగ్గురు చామకాల్వ ఏరియాకు చెందిన ఆటో డ్రైవర్లు బాబాఫకృద్దీన్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని సిఐ తెలిపారు. బాబాఫకృద్దిన్ పరిస్థితి విషమంగా ఉండడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముగ్గురు మద్యం మత్తులో బాబాఫకృద్దిన్‌పై దాడి సంఘటనలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మోడల్ పోలింగ్ స్టేషన్లుగా తీర్చిదిద్దండి -ట్రైనీ ఐఏఎస్ చల్లా కళ్యాణి



**వెల్దుర్తి,మే8,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం,బాలుర హైస్కూల్‌లో ఉన్న 215,216 పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ట్రైనీ ఐఏఎస్ చల్లా కళ్యాణితో మండల అధికారులను ఆదేశించారు.పోలింగ్‌స్టేషన్ల ఆకస్మిక తనిఖీలో భాగంగా బుధవారం వెల్దుర్తికి వచ్చిన ఆమె పై రెండు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.వివరాలను మండల ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటర్లకు అన్ని రకాల మౌలికవసతులు కల్పించాలన్నారు.కార్పెట్లు పరచి,బెలూన్లతో స్వాగతం పలికేలా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివశంకరప్ప,ఇఓఆర్డీ నరసింహులు,బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం..

**- పాల్గొన్న విద్యార్థులు..అందుబాటులో పుస్తకాలు..**



**కోసిగి, మే 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ప్రసన్నకుమార్ ఉత్తర్వుల మేరకు కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్ నేతృత్వంలో కోసిగి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం కొనసాగుతోంది.. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్నారని కోసిగి గ్రంథాలయ నిర్వాహకులు దుళ్లయ్య తెలిపారు.. జూన్ 11వ తేదీ వరకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఇప్పటికే సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలిసి గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేసామన్నారు.. ఈ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక సమీక్షలు, పుస్తక పఠనం, ఆటల పోటీలు, తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ నిర్వహకులు దుళ్లయ్య పేర్కొనా న్నరు.. ఈ మేరకు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## మైపర్ కళాశాల యందు దివిస్ ల్యాబ్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్



**కర్నూలు విద్య, మే 8, ప్రభాతవార్త:** స్థానిక ఏ క్యాంపు నందు గల మైపర్ కళాశాల యందు బుధవారం అనగా దివిస్ ల్యాబ్స్ వారు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో 45మంది సెలెక్టు అయ్యారు. వీరికి కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ కళాశాల అకాడమిక్ డైరెక్టరు స్టెల్లా, ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. కె సురేష్ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో దివిస్ ల్యాబ్స్ హెచ్ మేనేజరు అమర్నాధ్, పూర్ణ ప్రసాద్, టిపిఓఎస్ వేణు, అకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు అందరు సహకరించండి

**- సీఐ ప్రీతమ్‌రెడ్డి**



**బేతంచెర్ల,మే8,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో 13వ తేదిన జరిగే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సీఐ ప్రీతమ్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వైఎస్సార్‌సిపీ, టీడీపీ, సీపీఐ, సీపీఎం, జనసేన, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో వారి వారి రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాలు ఎవరికి ఇబ్బంది లేకుండా నిర్వహించుకోవాలని సూచించారు. అల్లర్లకు, ఇతర ఇబ్బంది కలిగించే విషయాలకు ఏ రాజకీయ పార్టీ ప్రతినిధులైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది పార్టీలోని అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలకు తెలియజేసుకోవాలని ఆయన సూచించడం జరిగింది. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

## విశ్వహిందూ పరిషత్ శ్రీవరసిద్ది వినాయక ప్రఖండ జన జాగరణ సమావేశం



**కర్నూలు విద్య, మే 8, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ శ్రీవరసిద్ది వినాయక ప్రఖండ జన జాగరణ సమావేశం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం రెవిన్యూ కాలనీ భరత్‌మాత దేవాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించినట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మే 13న జరిగే ఎన్నికల్లో హిందూవులంతా 100 శాతం ఓటు వేయాలని, హిందూ ధర్మానికి సహకరించే వ్యక్తులకే ఓటు వేయాలని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతికార్యకర్త వ్యక్తిగతంగా 100 కుటుంబాలను కలిసి సమావేశాలు నిర్వహించాలని తన ఓటు హక్కును వినియోగించుకొని ప్రతి విశ్వహిందూ పరిషత్ కార్యకర్త 100 కుటుంబాలతో హిందువుకే ఓటు వేయించేదిశగా ప్రేరేపించాలని నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి అన్నారు. హిందూ సమస్యలపై పోరాడే వ్యక్తులకు ఓటు వేయాలని అయోధ్య శేషాచలపతి అన్నారు. ఈకార్య క్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఈపూరి నాగరాజు, జిల్లా మాతృశక్తి సంయోజిక జంపాల రాధిక, జిల్లా లీగల్ ఉమాకాంత్‌రెడ్డి, ప్రఖండ ఉపాధ్యక్షులు బాబురావు, కార్యదర్శి సంజీవయ్య, సహకార్యదర్శి శివాజీరావు, లక్ష్మీనరసయ్య, సత్యనారాయణ, నాగేంద్రుడు, ఓబులేసు, త్రిలోక్‌నాథ్, రామకృష్ణారెడ్డి, మోహనాచారి, వినోద్‌కుమార్, జయప్రకాష్‌సింగ్, టి నాగరాజు, మల్లిఖార్జునసింగ్, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవము



**నంద్యాల, హస్పటల్,మే 8,ప్రభాతవార్త**
స్థానిక ప్రభుత్వం అసుపత్రిలో కాన్‌పరెన్సు హాలనుందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్య ్యంలోఘనంగా అంతరా ్జతీయ రెడ్ క్రాస్ దినోత్సవము నిర్వహించారు. ఈ వేడుకలు ఇండియాన్ రోడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి అద్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాదికారి వెంకటరమణ సూపడెంట్ ప్రసాదరావు, ఎడియం డాక్టరు శజరీష, నంద్యాల ఐయంఏ ప్రసిడెంట్ డాక్టరు వసుధరాని, నంద్యాల బార్ అసోషియేషన్ అద్యక్షులు రావినూతల దుర్గప్రసాదు రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ మారుతీ కుమారు పాల్గొన్నారు.

## ఉత్తమ మోటివేషన్ స్పీకర్ గా కేడీజే బాబు

**: ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వారిచే బెస్ట్ మోటివేషన్ స్పీకర్ గా సర్టిఫికెట్ అందుకున్న కే డీజే బాబు**



**కర్నూలు మే 8, ప్రభాతవార్త:** ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ రెండు రోజుల తరగతుల కార్యక్రమం నల్గొండలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్ హాజరై సర్టిఫికెట్ ను అందజేశారు ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు యువత ఉన్నత స్థానానికి మంచి భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న మంచి మార్గంలో నడిచే విధంగా తమ వంతుగా ఎంతో కృషి చేస్తూ విద్యావిద్యార్థుల అభివృద్ధిలో విద్యార్థులు యువత పాత్ర ఎంతో కీలకమని వారిని సన్మార్గంలో నడిచే విధంగా మోటివేషన్ చేస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కోరుతూ మ్యాజిక్ ద్వారా పిల్లలకు మోటివేషన్ చేసిన రిటైర్డ్ టీచర్ ప్రముఖ మెజీషియన్ సామాజిక కార్యకర్త గత రెండు సంవత్సరాల్లో పది రాష్ట్రాలలో 59 ప్రోగ్రాంలు చేసినందుకు ప్రతి ఒక్కరు అభినందించారు మోటివేషన్ స్పీకర్ కేడీజే బాబును అభినందించారు,కే డి జే బాబు మాట్లాడుతూ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను అన్నారు ఇంకా విద్యార్థులను వారి మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆలోచనతో 2024సం, మే నెల నుంచి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు ఇంకా ఎంతోమంది ట్రైనర్లుగా తయారై సమాజంలో మార్పు తీసుకురావాలని తెలిపారు ఈ అవార్డు తనకు దక్కినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ ఇంపాక్ట్ డైరెక్టర్ చెన్నయ్య గౌడ్ శ్యామ్ రాథోడ్ సరిత మరియు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి వద్దకే పథకాలు

**: సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదెల నాగ తులసిరెడ్డి**

**మిడుతూరు, మే 8, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో, ఏ నాయకుడు చేయలేని సంస్కరణలు ప్రవేశపెట్టి ఇంటి వద్దకే పథకాలు అమలు పరచిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని సర్పంచ్ తమ్మిదెల ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ నాగ తులసిరెడ్డిలు అన్నారు. బుధవారం గ్రామంలో వైకాపా నాయకులు తమ్మిదెల సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు కూడా జరిగాయని, ఇది ప్రతి ఒక్కరు గుర్తించి తెలుసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా పథకాలు ప్రజల వద్దకు అమలు కాకపోతే ఒక్క నెలకే ప్రజలు ఎంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇలాంటి సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతోనే వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం సీఎం జగన్ ఇంటి వద్దకే పథకాలు అందజేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో విద్య, వైద్య విధానంపై పూర్తిస్థాయిలో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి రూపురేఖలు మార్చి మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు కావాల్సి న చర్యలను సీఎం జగన్ చేపట్టారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో వైకాపా ఆధ్వర్యంలో ప్రతి గ్రామం అవినీతికి తావివ్వకుండా పథకాలు అమలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిదెల చిన్న పుల్లారెడ్డి, ఎల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబీరసూల్, అబ్దుల్ కరీం, రాంగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, రవిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి సమయం 48 గంటలే -బిసి

**నంద్యాల, మే 8,ప్రభాతవార్తప్రతినిధి :**



రాష్ట్రాన్ని పట్టుకుని జలగలాగా పట్టి పీడించిన వైసిపి ప్రభుత్వానికి సమయం ఇక కేవలము 48 గంటలు మాత్రమే ఉందని బనగానపల్లె తెలుగు దేశం పార్టి అభ్యరి ్థ బిసిజనార్దనరెడ్డి అన్నారు. బుదవారము సంజామల మండలంలోని అల్వకొంఒడ గ్రామంలో మాజీ సర ్పంచు వైసిపి బూత్ కన్వినరు వైసిపిని వీడి తెలుగు దేశం పార్టి తీర్థము బిసి సమక్షంలో పుచ్చుకున్నారు. ఈ చేరిన స్థానిక నాయకుడు చిన్నబాబు అద్వర్యంలో వైసిపి నాయకుడు అరికట్ల వేణుగోపాల్‌రెడ్డి మరియు వైసిపి బూత్ కన్వినరు అబ్దుల్: రహీం నరసయ్య రామయ్య లు తెలుగుదేశం పార్టి తీర్థము పుచ్చుకున్నారు. ఈసందర్బముగా వారికి పార్టి కండువ కప్పి పార్టిలోకి బిసిఅహ్వానించారు. అనంతరముబిసి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంనకు రోజులు దగ్గర పడ్డాయని అ ప్రభుత్వంనకు కేవలము 48గంటల సమయం మాత్రమే ఉందని చెప్పారు. జూన్ 4వ తేది ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కుర్చీ ఖాళీ చేయాల్సి న సమయం అసన్నమైందన్నారు. ఒక్క చాన్సు పేరుతో రాష్ట్రాన్ని సర్వ నాశనము చేశారని చెప్పారు. ఎక్కడ చూసిన అప్పులు తప్పన మరి ఏదో కనిపించడము లేదన్నారు. వైసిపి పతనాన్ని పోస్టల్ బా ్యలెట్‌లే నిదర్శమన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఉద్యోగికి కూటమికి ఓటు వేశారని చెప్పారు. కోస్తా జిల్లాలో కూటమికి ఓటు వేసిన సచివాలయ ఉద్యోగిపై దాడి చేయడము చాలా సిగ్గు చేటన్నారు. బారతరిలో కృష్ణుడు శిశుపాలని వంద తపులు చేసేంత వరకు ఏమి అనలేదని అలాగే నేటి జగన్ అనే శిశుపాలునికి వంద తప్పులు పూర్తి అయ్యాయని అందుకే అయన కూర్చునే కుర్చికి నూకలు చెల్లాయని చెప్పారు. జూన్4వ తేదిన కుర్చి ఖాళీ చేసితీరాలని చెప్పారు.

# ప్యాకేజీ తీసుకోలేదని ప్రమాణం చేసే దమ్ముందా..!

:- వాల్మీకులను అడ్డుపెట్టుకొని పెత్తనం చేస్తుంది ఎవరు..?

:- టిడిపి మండల కన్వినర్‌ను డమ్మిని చేసి రాజకీయాలు చేస్తుంది ఎవరు..

:- వైసిపి యువ నేత రవిచంద్రారెడ్డి



**పెద్దకడుబూరు, మే 8, ప్రభాతవార్త :** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది పెద్దకడుబూరు మండలంలో అధికార ప్రతిపక్ష నాయకుల మాటల తూటాలు పేలుతున్నాయి ఒకరిపై మరొకరు రాజకీయ వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటూ దూసుకెళ్తున్నారు. ఇటీవల టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి బహిరంగ సభలో టిడిపి నేత రమాకాంత్‌రెడ్డి, వైసిపి నేత రవిచంద్రరెడ్డిపై చేసిన ఘాటు విమర్శలు పొలిటికల్ సర్కిల్‌లో కాక పుట్టించాయి. ఆ విమర్శలకు కౌంటర్‌గా బుధవారం వైసిపి నేత రవిచంద్రరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ 2019లో టిడిపి నేత రమాకాంత్‌రెడ్డి తిక్కారెడ్డితో ప్యాకేజీ తీసుకుని 2024లో టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డితో ప్యాకేజీ తీసుకున్న మాట మంత్రాలయం నియోజకవర్గంతో పాటు ఎమ్మిగనూరు, ఆదోని నియోజకవర్గాల్లో ఎవరిని అడిగినా చెప్తారని ప్యాకేజీ తీసుకోలేదని ఏదైనా దేవాలయం దగ్గర ప్రమాణం చేసే దమ్ముందానని టిడిపి నేతకు సవాల్ విసిరారు. బోయలను అణగదొక్కి పెత్తనం చేస్తుంది ఎవరని ప్రశ్నించారు. టిడిపిలో బోయ సామాజిక వర్గానికి చెందిన బసలదొడ్డి ఈరన్న మండల కన్వీనర్‌గా ఉంటే అతనిని డమ్మీ చేసి రాజకీయాలు చేస్తున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. పెద్దకడుబూరు మండలంలో ఉన్న వాల్మీకులు ఆలోచించుకోవాలన్నారు. తనను బచ్చా అంటూ చేపల రెడ్డి అంటూ పదేపదే విమర్శలు చేస్తున్నారని ఈ బచ్చ చేతిలోనే టిడిపి నేత రెండుసార్లు ఓడిపోయాడన్నారు. నేను చేపల వ్యాపారం చేస్తున్న మాట వాస్తవమేనని ఏ చెరువులను కబ్జా చేయలేదని టిడిపి ప్రభుత్వంలో చిన్నతుంబళం చెరువుకు నీరు-చెట్టు కింద రూ.1కోటి మంజూరు అయితే కేవలం రూ.10లక్షలతో పనులు చేయించి మిగతా సొమ్మును స్వాహా చేసింది ఎవరన్నారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వైసిపి నాయకులు, కార్యకర్తలకు దొంగ పట్టాలు ఇచ్చారని విమర్శిస్తున్నారు కాంగ్రెస్, టిడిపి హయాంలో దాదాపు 12ఏళ్ల అధికారంలో మీరే ఉన్నారు కదా అప్పుడు ఎందుకు దొంగ పట్టాలని రద్దు చేయలేదని ప్రశ్నించారు. అలాగే కురువ వీధిలో మీరు మీ శిష్యుడు మల్లికార్జున కురువలకు కళ్యాణ మండపం మంజూరు అయ్యిందని ఉత్తుత్తి భూమి పూజ చేశారని అప్పట్లో మంజూరైనట్లు జీఓ ఏముందని విమర్శించారు. కురువలకు మేము మేలు చేస్తే ఎందుకు మీకు భాద అన్నారు. అనవసరంగా తనపై అసత్య ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బొల్లవరం జంబులయ్య మృతి

**– ఎంఎల్‌ఏ ఆర్థర్ పలువురు నేతలు సంతాపం**

**పగిడ్యాల, మే 8, ప్రభాతవార్త :** పగిడ్యాల చెందిన బొల్లవరం జంబులయ్య అలియాస్ జయప్రకాష్ (52) అనారోగ్యంతో మృతి చెందాడు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. దళితకాలనీలో విషాదం నెలకొంది. కుటుంబసభ్యులు జంబులయ్య భౌతికకాయాన్ని పగిడ్యాల స్వగృహానికి తరలించారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో బుధవారం ఎంఎల్‌ఏ తొగురు ఆర్థర్, రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, వైకాపా నియోజకవర్గం యువజననాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, శ్రీనివాసరెడ్డి, నారమ్మ గారి గోవిందరెడ్డి, చిట్టిరెడ్డి, ఉదయకిరణ్‌రెడ్డి, దామోదరెడ్డి, మహేశ్వరెడ్డి, ఎంపిటిసి మిద్దె స్వాములు, మాజీ ఎంపిటిసిపెరుమాల భాస్కర్, యువరైతు పెరుమాల సుధాకర్, పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. జంబులయ్య భార్య కాంతమ్మ, కుమారుడు శ్యామ్, కూతురు శ్వేత, కుటుంబసభ్యులను పరమార్శించి సంతాపం తెలిపారు. జంబులయ్య మృతికి ప్రగాఢసానుభూతితెలిపారు. జంబులయ్య మృతితీరనిలోటని వారు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో జంబులయ్య కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్ననేపథ్యంలో ఎంఎల్‌ఏ ఆసుపత్రికివెళ్లి వైద్యులకు మెరుగైన వైద్యంఅందించమనీసూచించారని తెలిపారు. వైఎస్ఆర్ అభిమానంతో 2019 ఎన్నికల్లో వైకాపా కార్యకర్తగా చురుకైన పాత్ర పోషించారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అభిమానికి కొంతకాలం కొనసాగారు. రెండు దఫాలు పగిడ్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటిచేశారు. అదేవిధంగా పగిడ్యాల దళితకాలనీలో మాజీ ఎంఎల్‌ఏ ఎక్కల దేవి ఐజయ్య డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఉచితంగా అందజేయడంతో దాతల నుండి విరాళాలు సేకరించి భారీగా విగ్రహం ఏర్పాటు కోసం



జంబులయ్య కీలకపాత్ర పోషించారనీ, పగిడ్యాలలో జంబులయ్యకు ఒక గుర్తింపు వుందనీ స్థానికులు తెలిపారు. జంబులయ్య అకస్మికమృతి పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. బంధు మిత్రులు, పార్టీలకు కులమతాలకు అతీతంగా చివరి సారిగా జంబులయ్యకు కన్నీటి వీడ్కోలు తెలిపారు.

## వేసవిలో తాగునీటి సమస్యతలెత్తకుండా అధికారులు

# తగిన చర్యలు తీసుకోవాలి - జెడ్పీటిసి పుల్యాల దివ్య



**పగిడ్యాల, మే 8, ప్రభాతవార్త :** వేసవిని దృష్టిలో వుంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్యసమావేశం ఎంపిడిఓ మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ మండతున్న ఎండలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, మరోవైపు తాగునీటి ఎద్దడి మండల పరిధిలోని లక్ష్మాపురం, నెహ్రూనగర్, కొత్త ముచ్చుమర్రిగ్రామాల్లో నెలకొందనీ కావున అధికారులు తక్షణమే స్పందించితాగునీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. జాతీయ ఉపాధిహామీపథకం కింద ఉపాధికూలీలకుఉపాధిపనులు కల్పించాలన్నారు. అదేవిధంగా మండుతున్న ఎండలను దృష్టిలో వుంచుకుని ఉపాధికూలీలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారనీ, కావున వారికి తగిన వసతులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత అధికారులపై ఎంతైనా వుందనీ ఎంపిపి మండల్ల మల్లేశ్వరి అన్నారు. స్పందించిన ఎపిఓ మద్దిలేటి ఉపాధికూలీలకు వసతులు కల్పిస్తామనీ ఎపిఓ మద్దిలేటి సమాధానం ఇచ్చారు. నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరిమాట్లాడుతూ నీటి ఎద్దడి నెలకొందనీ, దీనికి కారణం విద్యుత్ కోత అన్నారు. అదేవిధంగా మండతున్నఎండల వల్ల భూగర్భజలాలు ఇంకిపోతున్నాయనీ, బోర్లలలో నీరుకూడా లేనందున మరమ్మత్తులు చేపట్టినీటి ఎద్దడితోపాటు విద్యుత్ సమస్యను కూడాను పరిష్కరించాలనీ అధికారులను నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి కోరారు. నీటిఎద్దటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామనీ ఆర్‌డబ్ల్యూఎస్‌జెఇ శివకుమార్ సమాధానం ఇచ్చారు. ఎంపిడిఓ కవిరాజు మాట్లాడుతూ మండల సర్వసభ్యసమావేశం దృష్టికివచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామనీ ఎంపిడిఓ కవిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.సుభాన్, మండల ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ శివకుమార్, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, ఎపిఓ మద్దిలేటి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, ఎంపిటీసిలు గోపాల్, గౌరమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, సమతాయశోధర, వీరన్నయాదవ్, మల్లికార్జున, వెంకటేష్, మంజుల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 40వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరిక

**దేవనకొండ, మే 8, ప్రభాతవార్త :** మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన 40వైసిపి ఎరుకల కుటుంబాలు రాష్ట్ర టిడిపి కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు, జనసేన ఆలూరు ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప, మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి పార్టీలోకి చేరారు. ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్‌కు మద్దతుగా గ్రామ టిడిపి నాయకులు నాగేష్, లతీఫ్, తిమ్మప్ప, చిన్న రాముడు, చిన్న వెంకప్ప, రామానాయుడు, రాఘవేంద్రల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేసి ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు కురువ నాగరాజు, వీరభద్రగౌడ్‌లకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల వల్ల పేదలు లబ్ది చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన

# మహానందీశ్వర స్వామి ఆలయం

**మహానంది, మే 8, ప్రభాతవార్త :** మహానంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, మహానంది మండలం లోని రెవెన్యూయేతర గ్రామం. ఇది మహానంది మండలానికి కేంద్రం. నల్లమల కొండలకు ఇది తూర్పున ఉంది. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందులలో మహానంది ఒకటి. ఇక్కడ ఒక ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం ఉంది. ఇది మహా శివుడు మహానంది రూపంలో వెలసిన పుణ్యక్షేత్రం. శివుని గొప్ప ఉత్సవంగా పేరొందిన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, లేదా మార్చిలో ఘనంగా ఇక్కడ ఉత్సవం జరుగుతుంది. ఈ పురాతన ఆలయం సా.శ. 7 శతాబ్దం నాటిది. 10వ శతాబ్దపు పలకల శాసనాలు ప్రకారం ఈ దేవాలయం అనేక సార్లు మరమ్మత్తులు జరిగినట్లుగా, పునర్నిర్మించబడినట్లు తెలుపుతున్నాయి.

**మహానందీశ్వరాలయం, మహానంది :** ఇక్కడ గల స్వామి మహానందీశ్వరుడు, అమ్మవారు కామేశ్వరీ దేవి. ఇక్కడి మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది%ళి3ఠి%. ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాదిత్యుని పాలనాకాలం (680-696) నాటిదని అంచనా. ఇచ్చట గల శివలింగం ఎత్తుగా కాక కొంచెం తప్పటగ వుంటుంది. పుట్టలో గల స్వామివారికి ఆవు పాలు ఇస్తుండగా కోపించిన యజమాని ఆవుని కొట్టగా పుట్టలో గల స్వామివారిని ఆవు తొక్కుట వలన లింగం కొంచెం అణిగివుంటుందని కథనం. ఆవు గిట్ట గుర్తు లింగముపై వుంటుంది. ఇచ్చట శుద్ధ స్ఫటిక వర్ణంలో కనిపించే జలం జలజలా ప్రవహించే దృశ్యం మహానంది ప్రత్యేకత. ఈ పుష్కరిణిలు విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనాన్ని తెలియచేస్తుంది. ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిలనుండి ధారావాహకంగా వస్తుంటుంది. ప్రధాన ఆలయంలోని లింగం క్రింద భూమిలో ఐదు నీటి ఊటలు ఉన్నాయి. లింగం క్రింద నుండి నీరు ఊరుతూ వుంటుంది. ఆ నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుంది. అందులోనికి వచ్చిన నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుంది. ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో (1.7 మీటర్లు) నిర్మలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు. ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుంది. వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలంలోనూ మలినాల్లేకుండా తేటగా.. సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం! ఐదున్నర అడుగులు లోతున్నా



క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుంది. ఆలయ ఆవరణంలో కొన్ని బావులున్నాయి. అన్నింటిలోను ఇలాంటి నీరే ఉంటుంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగు నీరు అందజేస్తుంది. ఇచ్చట బ్రహ్మ, విష్ణు, రుద్ర గుండాలు (పుష్కరుణులు) ఉన్నాయి. మహాశివరాత్రి పుణ్యదినాన లింగోద్భవసమయలో అభిషేకం, కళ్యాణోత్సవం, రథోత్సవాలు జరుగుతాయి. కోదండరామాలయం, కామేశ్వరీదేవి ఆలయం ఇతర దర్శనీయ స్థలాలు. మహానందికి 18 కిలోమీటర్ల పరిధిలో తొమ్మిది నంది ఆలయాలు ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి నవ నందులని పేరు. ఈ ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే, గర్భాలయానికి ప్రక్కన ఒక శిలా మండపం ఉంది. అది నవీన కాలంలో చెక్కిన శిల్పాలు. ఆ శిలా స్థంబాలపై ఆ శిల్పి తల్లి తండ్రుల శిల్పాలు చెక్కి తల్లి దండ్రులపై తనకున్న భక్తిని చాటుకున్నాడు. అదే విధంగా స్థంబాలపై, గాంధీ మహాత్ముని ప్రతిమ, ఇందిరా గాంధి ప్రతిమ, జవహర్ లాల్ నెహ్రూ ప్రతిమలను చెక్కి తనకున్న దేశ భక్తిని చాటుకున్నాడు. ఈ క్షేత్రం 19వ శతాబ్ది తొలిభాగంలో కీకారణ్యంగా ఉండేది. 1830లో ఈ ప్రాంతానికి కాశీయాత్ర లో భాగంగా వచ్చిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రాచరిత్రలో భాగంగా ఆ వివరాలు వ్రాశారు. గుడి చుట్టూ సకలఫల వృక్షాలూ ఉండేవనీ, గుడి సమీపంలో ఒక గుడిసె కూడా ఉండేది కాదని అతని వ్రాతల వల్ల తెలుస్తుంది. అప్పట్లో అన్ని వస్తువులు బసవాపురం నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. చివరకు నిప్పు దొరకడం కూడా ప్రయాసగానే ఉండేదని వ్రాశారు. రాత్రిపూట మనుష్యులు ఉండరనీ తెలిపారు. అర్చకునిగా తమిళుడు ఉండేవారనీ, వచ్చినవారు తామే శివునికి అభిషేకం చేసి పూజించేందుకు అంగీకరించేవారని తెలిపారు. అర్చకుడు ప్రతిదినం ఉదయం తొలి జాముకు వచ్చి ఆలయగర్భగుడి తెరిచేవారు. గోసాయిలు, బైరాగులు రెండు మూడు రోజులు ఆ స్థలంలోనే ఉండి పునశ్చరణ చేసేవారు. మొత్తానికి 1830ల నాటికి ఇది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధమైనా సౌకర్యాలకు తీవ్రమైన ఇబ్బంది ఉండేది.%ళి5ఠి% నంద్యాల నుండి మహానందికి బస్సు సౌకర్యం ఉంది. గిద్దలూరు-నంద్యాల మార్గంలో ఉన్న గాజులపల్లె, ఇక్కడికి సమీప రైల్వే స్టేషను.%ళి6ఠి

## వైసిపిని వీడి టిడిపిలో చేరిన కార్యకర్తలు



**మాధవరం(మంత్రాలయం), మే 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి మజారా గ్రామమైన ఓంనగర్ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు బుధవారం టిడిపి పార్టీలో చేరారు. టిడిపి ఉమ్మడి ఎంఎల్‌ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిల సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఓంనగర్ గ్రామానికి చెందిన పురుషోత్తం, సందీప్, పెద్ద రంగన్న, ఉచ్చీరప్ప, యువరాజు, పులికొండ తదితర సుమారు 30 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు. వీరికి రాఘవేంద్రరెడ్డి సోదరులు టిడిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వానికి..ఈ ప్రభుత్వానికి.. తేడా గమనించాలి..!

:- ఎంపిపి తనయుడు ఈసా, ఎస్‌డిపిఐ నాయకులు హమీద్



**హొళగుంద, మే 8, ప్రభాతవార్త :** ప్రజలు గత ప్రభుత్వానికి..ఈ ప్రభుత్వానికి..తేడా గమనించాలని..ఎంపిపి తనయుడు ఈసా, ఎస్‌డిపిఐ నాయకులు హమీద్, కొలిమి సలాం, సైఫుల్లాలు అన్నారు. బుధవారం ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షికి మద్దతుగా ఎస్‌డిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. చంద్రబాబు అపద్దపు హామీలు ఎవ్వరు నమ్మరన్నారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా విరుపాక్షి, ఎంపి అభ్యర్థి బివై రామయ్యలను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో హనీఫ్, వార్డుమెంబర్లు అబ్దుల్ రెహమాన్, సుభాన్, అబ్దుల్ అహాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను సద్వినియోగం చేసుకున్న జర్నలిస్టులు




**పత్తికొండ, మే 8, ప్రభాతవార్త :** పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకున్నట్లు ఎన్నికల అధికారి రామలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో మూడోరోజు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ జరుగగా నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులందరు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవడంతో పోలింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.

## వైసిపి, టిడిపి రెండు మోడీ భజన పార్టీలు..!

:- గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

:- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీకృష్ణ దొర



**పెద్దకడుబూరు, మే 8, ప్రభాతవార్త :** వైసిపి, టిడిపి రెండు నరేంద్ర మోడీ భజన పార్టీలేనని ఆ పార్టీలతో అభివృద్ధి సాధ్యం కాదని, గ్రాములు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ దొర అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాపురం గ్రామంలో శ్రీ గంగాభవాణి దేవిని మండల కాంగ్రెస్ నేతలు సిపిఎం నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి జరగాలంటే వైసిపి, టిడిపి పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇస్తే ప్రత్యేక హోదాతో పాటు పోలవరం పూర్తి చేస్తామన్నారు. జగన్, చంద్రబాబు ఎవరు గెలిచినా మోడీ కాళ్ల దగ్గర మోకరిల్లాలి తప్ప స్వతంత్రంగా పరిపాలన చేయలేరన్నారు. కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జగతప్ప, లక్ష్మన్న, సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, చిన్నతుంబళం, హనుమంతు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్‌రాజు, మల్లేష్, సయ్యద్ భాష, నాగరాజు, ఫిలిప్, సంసోన్, రాజయ్య తదితరులు పాల్గొనా న్నరు.

# స్వీప్ యాక్టివిటీ లో టోపీలను అవిస్కరించిన కలెక్టరు



**నంద్యాల, మే 8,ప్రభాతవార్తప్రతినిధి :** స్వీప్ యాక్టివిటీ కార్యక్రమంలో బాగంగా టోపీలను కలెక్టరు కె.శ్రీనివాసులు అవిస్కరించారు. బుదవారము తన చాంబరులో స్వీప్ యాక్టివిటీ కార్యక్రమంలో బాగంగా ఓటుకు హక్కు వినియోగంపై టోపీలను అవిస్కరించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్దతిలో జరుగుతున్న ఎన్నికల్లో బాద్యతగల పౌరులుగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పార్లమెంటు ,అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టరు కోరారు. ఓటును తననచ్చిన వారికి వేసి జిల్లాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. 18సంవత్సరాఉల దాటిన ప్రతి పౌరునిక రాజ్యాంగ ం ఓటు హక్కును కల్పించిందని వివిద రూపాల్లో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహణ కార్యమ్రాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టరు చెప్పారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న విలేఖరులు



**కర్నూలు న్యూసిటి, మే 8, ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదిన పోలింగ్ జరుగుతున్న సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్టుమెంటు వారు, అత్యవసర సేవలకు సంబంధించిన వారు పోలింగ్ రోజు ఓటు హక్కు వినియగించుకునే వీలుండకపోవడంతో రిటర్నింగ్ అధికారి అదేశాల మేరకు 6,7,8 తేదిల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తు కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఇందిరాగాంధీ మెమోరియల్ హైస్కూల్‌లో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నటువంటి విలేఖరులకు, కెమెరామెన్‌లు విధి నిర్వహణలో ఉండడం వల్ల ఈ ఎన్నికల్లో విలేఖరులు కూడ అత్యవసర సర్వీసు కింద పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును కల్పించడం జరిగింది. కర్నూలు జిల్లాకు సంబంధించిన 15 మంది విలేఖరులు తమ అమ్యూలమైన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## రథోత్సవానికి ముస్తాబైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం



**పత్తికొండ,మే 8,ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్తపేటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం రేపు (శుక్రవారం)జరిగే రథోత్సవానికి ముస్తాబు చేసినట్లు ఆలయ నిర్వాహకులు శివరామకృష్ణయ్య, సత్యనారాయణ,మహేష్‌గుప్త,సుమంత్,శ్రీనివాసులు,బత్తిన నారాయణ,వెంకటేశ్వరరావులు తెలిపారు. రథోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1903లో ఆలయం స్థాపించడం జరిగిందని నాటి నుండి నేటివరకు స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకోవాలన్నారు. రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## మల్యాలలో పిడుగుపడి రెండు ఎద్దులు మృతి

**నందికొట్కూరు,మే 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్యాల గ్రామంలో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగుపడి రెండు ఎద్దులు మృతి చెందాయి. మంగళవారం రాత్రి హోరాత్తుగా కురిసిన వర్షానికి చెట్లు,విధ్యుత్ స్థంభాలు నేలకూలాయి. వడ్డెనారాయణ కల్లంలో పిడుగుపడి రెండు లక్షలు విలువ చేసే ఎద్దులు చనిపోయాయి. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైతును ఆదుకోవాలని స్తానికులు కోరారు.

## విజయబావుట కోసం కోట్లు పంపిణీ? నంద్యాల జిల్లాలో ఓటుకు రెండు వేలటా?



**నంద్యాల, మే 8,ప్రభాతవార్తప్రతినిధి :** 2024 సార్వత్రికల ఎన్నికలు రెండు ప్రదాన పార్టిలకు లైఫ్‌అండ్ డెత్ సమస్యగా మారడముతో ఎలాగే గెలువాలనే లక్ష్యంతో నేతలు విజచబావుటా ఎగుర వేయాలనికి ఓటర్లకు కోట్లు వెదజల్లు తున్నారనే విమర్శలున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు తెలుగు దేశం, వైసిపి పార్టిలకు ఒక సవాల్‌గా మారాయి పోలింగుకు ఇంకి 5 రోజుల వ్యవది ఉండగనే నేతులు ఊశారు పడుతున్నట్లు సమాచారము. ఎలాగైన విజయం సాదించాలనే తపనతో ఇరువర్గాలు ఓటర్లకు రూ 2000 వంతున గాలం వేస్తున్నట్లు అత్యంత విశ్వనీయంగా తెలుస్తోంది. దీనిని నివారి ంచాల్సిన అదికార గనము చూస్తున్నరే విమర్శలు కూడా లేక పోలేదు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఈ పంపిణీ యదేదశ్చగా సాగుతుందనే అరోపనులు ఉన్నాయి. ముఖ్యంగ ఖజిల్లా కేంంరదమైన నంద్యాల్లో వార్డుల వారిగా ప్రత్యేక బృందాలు, కౌన్సిలర్స ్రగామా నాయకుల కనుసైగల్లో పంపకాలు గుట్టు తప్పడు కాకుండా చేస్తున్నారని తెలుసో్తంది. ఎఇన్నకల్లో ఎలా చప్పగా వున్నాయో హడావేడి లేకుండా చప్పగానే డబ్బులు పంపిణీ చేస్తున్నారనని తెలిసింది. ఇప్పటికే 60శాతము డబ్బులు ఓటర్లకు చేరాయాని సమాచారము వ్యాపారాలు చేసుకుని ఇంటికి వెళ్లే సమయంలో కాపు కాచి డబుబ్లఉ పట్టుకునే అదికారులు సంచుల్లో లక్షలు తీసుకుని ఓటర్లకు పంపికాలు చేస్తున్న అదికారులు పట్టించేకోలేదని అరోపనలు ఉన్నాయి.నంద్యాలల్లో దాదాపు రెండు లక్షలు మంది ఓటర్లు ఉండగా వారికి ఓటకు రూ 2వేలు పంపిణీ చేస్తున్నట్లు సమాచారము అంటే రెండు పార్టిలు అందరికి ఓటు కోసం డబ్బులు పంపినీ చేస్తే ఓటరు రూ 4000జమ అవుతుందని అంటునా న్రరు. ఇక్కడి 42వార్డులు ఉండగా అయా వార్డుల ఇంచార్జ్జి.లు నాయకుల సహాయంతో ఈ పంపినీ యదేచ్ఛంగా జరుగుతునట్లు తెలుసో్తంది.మరి ఇంత మంది అదికారులు ఉన్న కూడా ఓటర్లను ప్రలోభ పెట్టి డబ్బులు పంపినీ చేస్తుంటే మరి వారి జాడ కనిపించ,లేదనే అరోపనులు ఉన్నాయి.

## డిపాజిట్ గల్లంతు అంటే ఏమిటో తెలుసా...



**నంద్యాల విద్య, మే 8, ప్రభాతవార్త:** ఈనెల 13న లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల్లో పాల్గొనాలంటే ప్రతిఒక్కరు నామినేషన్ వేయాలి. నామినేషన్ వేసే సమయంలో కొంతమొత్తం చెల్లించాలి. దీన్ని ధరావత్తు లేదా డిపాజిట్ అంటారు. పార్లమెంటు స్థానానికి పోటీచేసే వ్యక్తులు డిపాజిట్‌గా రూ.25 వేలు చెల్లించాలి. ఎస్సీ,ఎస్టీ క్యాటగిరికి చెందిన వారు రూ.12,500 చెల్లించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్ వేసే సమయంలో జనరల్ బిసి క్యాటగిరికి చెందిన అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఈఅభ్యర్థికి డిపాజిట్ దక్కాలంటే ఎంపీగా, ఎమ్మెల్యేగా మొత్తంగా పోలైన ఓట్లతో కనీసం 1/6 శాతం ఓట్లు పోటీచేసిన అభ్యర్థికి రావాలి. అలా ఓట్లు రాని పక్షంలో సదరు అభ్యర్థి డిపాజిట్ గల్లంతు అవుతుంది. ఇలాంటి సందర్భాల్లో నామినేషన్‌కు చెల్ల్ంచిన సొమ్ము తిరిగి ఇవ్వరు. దీన్నే డిపాజిట్ గల్లంతు అవడం అంటారు. కొందరు సరదాగా పోటీచేయాలనే ఉద్దేశంతో ఎన్నికల సరళిని ఇబ్బందిని పెట్టెందుకు గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమిషన్ 1951 నాటి ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 34 (1)(ఎ) నిబంధన ప్రకారం ఎన్నికల్లో నామినేషన్ వేసిన ప్రతిఒక్కరు డిపాజిట్ చెల్లించాల్సిందే. ఓట్ల శాతం తగ్గితేడిపాజిట్ గల్లంతు అయినట్లు చెబుతారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల సంఖ్య ఎక్కువ కావడంతో ఒక బ్యాలెట్ యూనిట్ బదులు, రెండు బ్యాలెట్ల యూనిట్‌లు కూడ వచ్చిన సందర్భాలున్నాయి. వీటిని నివారించేందుకు భవిష్యత్తులో ఎన్నికల కమిషన్ మరిన్ని సంస్కరణలు చేపట్టనున్నట్లు తెలుసో్తంది. గతంలో చీఫ్ ఎన్నికల అధికారిగా ఉన్న టిఎన్ శేషన్ నిర్ణయాల వల్ల ఎన్నికలంటే సామాన్యుడికి కూడ అర్థమయ్యే రీతిలో ఉన్నాయి. ప్రస్తుతం ఎన్నికలు సజావుగా జరిగేందుకు కూడ ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

## ముఖ్యమంత్రుల అడ్డా.. అల్లూరు గడ్డ..

### అప్పట్లో ఎన్‌టిఆర్.. ఇప్పట్లో చంద్రబాబు..

**నందికొట్కూరుటౌన్, మే 8, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గంలో అల్లూరు ఒక చిన్న గ్రామం. కానీ స్థానిక నాయకులకు ఉండే గుర్తింపు వల్ల అల్లూరు గడ్డలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఈ గ్రామంలో బస చేసి సేద తీరారు. రాజకీయాల్లో సంచలనాలకు పెట్టింది పేరు అయిన విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల ప్రచారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికై సంచలనం సృష్టించారు. ఆయన ప్రచారంలో భాగంగా అల్లూరు గ్రామానికి చేరుకుని మాజీ ఎమ్మెల్యే ఇప్పల తిమ్మారెడ్డి స్వగృహానికి చేరుకుని అక్కడ బస చేశారు. ప్రస్తుత విషయానికి వస్తే ఇపుడు జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో బస చేశారు. ఇద్దరూ తెలుగుదేశం ముఖ్యమంత్రులు అల్లూరు గ్రామంలో బస చేయడం విశేషం. అప్పట్లో ఎన్‌టిఆర్, ఇప్పట్లో చంద్రబాబునాయుడు గ్రామానికి రావడాన్ని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రభుత్వమే



**కర్నూలు న్యూసిటి, మే 8, ప్రభాతవార్త:** బుధవారం పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు కలిసి పలు అంశాలపై చర్చించారు. కర్నూలు జిల్లాలో మునుపెన్నడు లేనివిధంగా అద్భుతమైన విజయం సాధించబోతున్నామని తెలిపారు. కర్నూలు జిల్లా స్థితిగతులతోపాటు రాబోయే ఎన్నికల్లో రా ష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగిస్తుందని తెలిపారు. 2019లో జగన్‌రెడ్డి రాక్షస ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవస్థలను భ్రష్టుపట్టించి అన్ని రంగాలను సర్వనాశనం చేశారని అందులో ముఖ్యంగా రైతు, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దారుణంగా పడిపోయి రాష్ట్ర ప్రజలు తీవ్ర నష్టపోయారని ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు ఎన్డియే కూటమికే పట్టం కట్టబోతున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాలో అన్నిరంగాలను అభివృద్ధిపథంలో తీసుకెళ్తామని ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, తాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి ఉద్యోగ విప్లవం తీసుకువస్తామని తెలిపారు. టిడిపి పార్ీ కష్టకాలంలో పనిచేసేవారందరిని గుర్తించేలా ప్రణాళిక ఏర్పాటుచేశారని త్వద్వారా న్యాయం చేకూర్చేవిధంగా వ్యవస్థ పనిచేస్తుందని ఎటువంటి అందోళన చెందాల్సిన అవసరం రామాంజనేయులకు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ కోసం పాటుపడాలని కోరారు.

## అన్నదాత పథకముతో తెలుగు దేశం ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది



**కోవెలకుంట్ల, మే 8,ప్రభాతవార్త :** ఎన్నికల్లో తెలుగు దేశం పార్టిని అదిరిపస్తే ప్రభుత్వం ఏర్పాట్లు చేసి అన్నదాతపథకము ద్వారా ఏటా రైతులకు రూ 20000అందించి అండగా నిలుస్తుందని బిసి క్షీరారెడ్డి మనోరమరెడ్డి మాదవిలో చెప్పారు. బనగానపల్లె తెలుగు దేశం అభ్యర్థి బిసిజనార్దనరెడ్డి గెలిపించాలని బిసి కుటుంబ సభ్యులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. నియోజక వర్గంలో సంజామల మండలంలోని అల్వకొండ , అవుకు మండలంలోని వారు ఎని న్నకల ప్రచారమును నిర్వహించారు. ఈసపందర్భముగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనే మహిళలకు ద్వీపము పథకముకింద ఏడాదికి మూడు సిలెండర్లు అలాగే 18ఏల్లు ని ండిన ప్రతి మహిళకు అడపడుచులకిఒ అడబిడ్డ కు నెలకు రూ 1500 నేరూ వారి ఖాతాల్లో తెలుగు దేశం ప్రభుత్వం జమ చేస్తుందని చెప్పారు. దీనిలో పాటు తల్లికి వందనం పేరు ఇంట్లో ఎంత మంది పిల్లఉ ఉన్నాప ఒక్కొక్కరిక ఏడాదికి రూ 15000 అంతేకాకుండా అన న్దదాత పథకముకింద రైతుకు ఏడాదికి రూ 20000 అర్థి సహాయం అందిస్తు ందని చెప్పారు. అలాగే వృద్దులకు, వితంతువులకు నెలకు 4000పించనుఅందించడము జరుగుతుందని చెప్పారు. ఏప్రిల్, మే జూన్ కలిపి జూలైలో రూ 7000 అందించడము జరుగుతుందని చెప్పారు.అలాగే అర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయానం సౌకర్యము కల్పిస్తున్నామని చెప్పారు.

## ఎన్నికల సిబ్బదికి రెమ్యునరేషన్ విడుదల

**నంద్యాల విద్య, మే 8, ప్రభాతవార్త:** ఈనెల 13న జరిగే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి విధులకు హాజరుకాబోతున్న అధికారులు, సిబ్బందికి గత ఐదేళ్ళక్రితం చెల్లించిన రెమ్యునరేషన్‌నే కొనసాగించనున్నారు.ఎన్నికల విధుల్లో పిఓ, ఏపీఓ, ఓపిఓతో పాటు మరికొందరు సిబ్బంది విధులకు హాజరవుతుంటారు. సెక్టార్ అఫీసర్లు,జోనల్ అఫీసర్లుగా నియమించిన వారికి రోజుకు రూ.1500లు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు. ప్రిసైండింగ్ అఫీసరుకు, కౌంటింగ్ సూపర్‌వైజర్‌కు రూ. 350లు చెల్లించనున్నారు. విడియో సర్వైలైన్ టీమ్‌కు రూ.1200లు, అకౌంటింగ్ టీమ్‌కు రూ.1000లు, నాల్గవతరగతి ఉదో ్యగులకు రూ.200లు చెల్లించాలని అదేశించారు. పోలింగ్ రోజున విధులకు నియమితులయ్యే పోలీస్ సిబ్బందికి, మొబైల్‌పార్టీ సిబ్బందికి హోంగార్డులకు, గ్రామ రక్షక దళానికి, వాలంటీర్లకు భోజనాలకు గాను నిధులను విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన రెమ్యునరేషన్‌పై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టతరమైన విధులకు నియమితులైన ఉద్యోగులకు నామమాత్రం రెమ్యునరేషన్ చెల్లింపులపై వారు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**హొళగుంద,మే 8,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం అమావాస్య కావడంతో ఆలయ అర్చకులు మల్లయ్య స్వామి,మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ,మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# మిడుతూరు మండలానికి చేసిందేమీ లేదు..

## ఓట్ల కోసం మిమ్ములను వాడుకుంటున్నారు .. మీ కోసం చంద్రబాబు హామీ ఇచ్చారు : మాండ్ర శివానందరెడ్డి



**మిడుతూరు, మే 8, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మిడుతూరు మండలానికి వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఎత్తిపోతల పథకం పేరుతో ప్రతి ఎన్నికల్లో ఈ మండలంలోని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడమే పనిగా పెట్టుకున్నారని, ఈ ప్రాంత రైతాంగం అభివృద్ధికి చంద్రబాబు హామీ ఇచ్చారని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని నాగలూటి, పైపాలెం, పీరుసాహేబ్‌పేట గ్రామాల్లో బుధవారం మాండ్ర శివానందరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం సాధిస్తామని, ఈ ప్రాంత రైతాంగానికి మాట ఇచ్చిన వైసీపీ నాయకులు, ఐదేళ్ల పాలన ముగిసినా మిడుతూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. కేవలం ఓట్ల కోసమే సాగునీరు చెప్పి రైతులను, ఇక్కడి ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని, ఈ విషయాన్ని స్థానికులు ఆలోచించుకోవాలన్నారు. అయితే తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల నందికొట్కూరుకు వచ్చినపుడు మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. చంద్రబాబు హామీ ఇచ్చారంటే చేసి తీరుతారన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పనులను జీరో నుంచి నూరు శాతం పూర్తి చేసింది, మల్యాల హంద్రినీవా ఎత్తిపోతల పథకం వద్ద రెండు పంపులను ఏర్పాటు చేసి కెసి రైతాంగాన్ని ఆదుకున్నది తెదేపా హయాంలోనే అన్నారు. అదేవిధంగా మిడుతూరు ఎత్తిపోతల పథకం కూడా చంద్రబాబునాయుడు పూర్తి చేస్తారని, ఈ ఎన్నికల్లో తెదేపాకు పట్టం కట్టాలని కోరారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహించాడని, అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల మత్స్యకారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్న బడ్జెట్ మంజూరు చేసినా మరమ్మతులు పూర్తి అయ్యేవని, దీంతో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు ఆ రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉండి ఉంటే భూగర్భజలాలకు ఎంతో మేలుగా ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాతా రమేష్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, రామేశ్వరరెడ్డి, రవీంద్రాబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.